

2

## కాంగ్రెస్ గెలుపు ఖాయం

ఎమ్మెల్యే సుదర్శనరెడ్డి ధీమా



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

మంగళవారం 14 మే 2024 పేజీలు 8

# ఓటరు తీర్పు పదిలం

## హస్తం వర్సెస్ కమలం

- జోరు తగ్గిన కారు
- చేయిచ్చిన బిఆర్ఎస్ నేతలు
- అంతుచిక్కని ఓటరు నాడి
- కుల, సామాజిక వర్గాలపైనే అభ్యర్థుల ఆశలు

(నిజామాబాద్ ప్రతినిధి - ప్రజాజ్యోతి -ఎడ్ల సంజీవ్)

నిజామాబాద్ పార్లమెంట్ ఓటర్ల తీర్పు ఈవీఎంలలో పదిలంగా ఉంది. మే 13న ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరిగింది. పార్లమెంట్ మొత్తంలో ఏలాంటి చిన్న అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ పూర్తి చేసారు. 1808 పోలింగ్ కేంద్రాలలో 8 మినహించి మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో సమయానికి పోలింగ్ పూర్తి అయింది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఓటరు తీర్పు మాత్రం హస్తం వర్సెస్ కమలం అన్నట్లుగా చర్చ జరుగుతుంది. కారు జోరు మాత్రం తగ్గింది. ఒకోక ప్రాంతంలో ఒకోక రకంగా ఓటర్లు తీర్పు చెప్పినట్లు తెలుస్తుంది. నిజామాబాద్‌కు చెందిన మున్నూరుకాపు సామాజిక వర్గానికి బాజిరెడ్డి గోవర్ధన్ బిఆర్ఎస్ పార్టీ నుంచి ధర్మపురి అరవింద్ బిజెపి నుంచి బరిలో ఉన్న సంగతి తెలిసిందే.

మిగతా 4లో...



# ప్రశాంతంగా పోలింగ్

- బారులుతీరిన ఓటర్లు - సత్ఫలితాలు ఇచ్చిన ఓటరు అవగాహన కార్యక్రమాలు
- ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్
- అదనపు కలెక్టర్ తో కలిసి పోలింగ్ స్థితిగతుల పర్యవేక్షణ



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:** లోక్ సభ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. 7 శాసనసభా నియోజకవర్గాల పరిధిలో 1808 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ జరిపిన అనంతరం అన్ని చోట్ల ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పోలింగ్ ప్రారంభ సమయానికే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ లలో నిలబడి...

మిగతా 3లో...

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల పై దాడులు కొనసాగుతాయి ఎంపీ ధర్మపురి అరవింద్**



**బోధన్ మే 13( ప్రజా జ్యోతి ) :** బోధన్ పట్టణంలోని ఉద్మిర్ గల్లీలో బూత్ నంబర్ 69 లో కాంగ్రెస్ బిజెపి కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది ఈ ఘర్షణలో బిజెపి కార్యకర్త నవీన్ కు తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన నవీన్ ను బోధనలో ఎంపీ అరవింద్ పరామర్శించారు గొడవ జరిగిన తీరును నవీన్ ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హిందువుల పై దాడులు కొనసాగుతాయని రాష్ట్రం తీవ్రవాదులకు అడ్డంగా తయార వుతుందని తీవ్ర ఆరోపణలు చేశారు దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ మరోసారి ప్రధాని కావాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే హిందువుల వ్యతిరేక పార్టీ అని ఎంపీ ఆరోపించారు నవీన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కోరారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజ్ తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ గెలుపు ఖాయం

**ఎమ్మెల్యే సుదర్శనరెడ్డి ధీమా**

**నవీపేట-ప్రజాజ్యోతి,మే-13.:** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయన తన స్వగ్రామమైన నవీపేట మండలం సిరనపల్లి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడ్తూ తనకు అందిన సమాచారం మేరకు రాష్ట్రంలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసేందుకు మొగ్గు చూపారన్నారు.దేశంలో అభివృద్ధికానీ,పలు ప్రాజెక్టుల నిర్మాణం గత కాంగ్రెస్ పాలన హయాంలోనే జరిగిందనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించారని, భాజపా హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని తెలుసుకున్నారని ,అందుకే మరోసారి కాంగ్రెస్ పట్ల



మొగ్గుచుపారని అభిప్రాయ పడ్డారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు వున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు



**సిరికొండ, మే 13 (ప్రజా జ్యోతి)** శ్రీనివాస్ మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామపంచాయతీలో 101 సంవత్సరాల వృద్ధురాలు ప్రేమలతో సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ... గత నాలుగు తరాలుగా ఎన్నికలను చూస్తున్నానని ఇప్పుడు ఎంపీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉందని శతాధిక వృద్ధురాలు అన్నారు ఆమెతోపాటు 74 సంవత్సరాల సత్యమ్మ, ఇమ్మానుయేల్ ,రేచల్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇమ్మానియేల్ మాట్లాడుతూ తమ యొక్క బామ్మ 101 సంవత్సరాల తర్వాత కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషకరమని అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి



**సిరికొండ, మే 13 (ప్రజా జ్యోతి)** శ్రీనివాస్నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సిరికొండ మండల వాస్తవ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ తన స్వగ్రామం రావుట్ల గ్రామంలో కుటుంబ సమేతంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... చదువుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. తప్పక తెలంగాణను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయనకు కోరారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ స్థానిక మాజీ సర్పంచ్ భూదేవ్వా రాజన్న,మాజీ ఉప సర్పంచ్ రఘువాస్, బాజిరెడ్డి అజయ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారీగా బారులు తీరిన ఓటర్లు

**ఫోటో పోలింగ్ కేంద్ర వద్ద బారులుగా ఓటర్లు**



**రెంజల్ ప్రజా జ్యోతి మే 13 :** రెంజల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుండే ఓటర్లు భారీ ఎత్తున బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామాలలోని ఓటర్ మహాశయులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే బారులు తీరి వారి ఓటు హక్కులను వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయత సంఘటన జరగకుండా పోలీసులు బలగాలతో మోహరించి భద్రతలను చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు మహాశయులకు ఇబ్బంది కాకుండా త్రాగునీటి వసతి ఇతర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాట్టి ప్రకాష్ రెడ్డి



**బోధన్ మే 13 ( ప్రజా జ్యోతి ):** బోధన్ పట్టణంలోని విజయ మేరీ హై స్కూల్ లో 56 బూత్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు

## నిరంతర విద్యుత్ సరఫరా




**ప్రజా జ్యోతి, నందిపేట్ :** నందిపేట్, మాక్లూరు మండలాల పరిధిలోని గ్రామాల్లో పోలింగ్ సమయంలో నిరంతరంగా విద్యుత్ ను సరఫరా చెయ్యడంతో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందినీ ప్రజలు ప్రశంసిస్తున్నారు. రెండు మండలాల పరిదిలో ఎక్కడ కూడా నిమిషం విద్యుత్ లో అంతరాయంలో ఇబ్బంది రాకుండా ఏడీ అశోక్ నిరంతరం గ్రామాలను పరిశీలించారు. పోలింగ్ సమయంలో విద్యుత్ సరఫరాలో సహకరించిన విద్యుత్ సిబ్బందిని అశోక్ అభినందించారు.

## రెంజల్ మండలంలో 81.14% పోలింగ్ శాతం నమోదు

**రెంజల్ ప్రజా జ్యోతి మే 13 :** నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో నిర్వహించగా, ఓటర్లు బార్లు తీరి ఓటు హక్కును వినియోగించుకోవడంతో రెంజల్ మండలంలో 81.14% నమోదైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 17 గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 29 వేల 357 ఓటర్లు ఉండగా పోలింగ్ నిర్వహించగా, 23821 ఓటర్లు ఓటును వినియోగించుకోవడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నమోదు ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

## ఈవీఎం మొరాయింపుతో ఆలస్యంగా ప్రారంభమైన ఎన్నికలు



సిరికొండ, మే 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ :మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కావలసిన ఎన్నికలు ఈవీఎం మొరాయింపుతో ఎనిమిది గంటలకు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే ముందుగా మాక్ పోలింగ్ నమూనా ఎన్నికలు నిర్వహించగా పనిచేస్తుందని, తిరిగి ఒరిజినల్ ఓటు ప్రారంభించే సమయానికి ఈవీఎం మొరాయించి ఇన్వాల్యిడ్ ఓట్ అని రావడంతో గంటసేపు నానా ఇబ్బందులు పడ్డారు అనంతరం పోలింగ్ ఆఫీసర్ చరవాణిలో ఇంజనీర్ ను సంప్రదించి డియర్ చేయడంతో గంటసేపటి తరువాత ప్రారంభమయ్యాయి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ప్రజలు ఈవీఎం పని చేయకపోవడంతో అసహనానికి గురయ్యారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 13 : పార్లమెంట్ ఎన్నికలు మండల పరిధిలో ప్రశాంతంగా ముగిసాయి.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ నిర్వహి ంచారు. ఉదయం నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు.మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువ ఓటర్లు ఆసక్తి చూపారు. మాణిక్ బండర్ పోలింగ్ కేంద్రాన్ని నిజామాబాద్ ఏసిపి రాజ వెంకటరెడ్డి పరిశీలించారు. మాక్లూర్ మండల కేంద్రంలో గల పోలింగ్ కేంద్రాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సందర్శించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## న్యాయవాద సంక్షేమ నిధి కేటాయింపు పట్ల నిజామాబాద్ బార్ అసోసియేషన్ హర్షం



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే13:రాష్ట్రం లోని న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.100 కోట్ల విడుదల చేస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రతిని ధులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షలు పెంచాలని న్యాయవాదుల సంక్షేమం కోసం ఇళ్ల స్థలాలు కేటాయించాలని న్యాయవాద వృత్తిలో నూతనంగా వస్తున్న జూనియర్ న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ మరియు స్టైఫండ్ మరియు ఆఫీస్ నెలకొల్పేందుకు ఆర్థిక సాయం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని కోరారు

# బోధనలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### చెదురు మొదురూ సంఘటన మినహా అంతా ప్రశాంతం



బోధన్ మే 13( ప్రజా జ్యోతి ) : బోధన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది తీవ్ర ఎండలకు దృష్ట్యా ఏడు గంటలకు ప్రారంభం కాదని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు బారులు తీరారు ఎండలకు భయపడి ప్రజలు ఉదయాన్నే పోలింగ్ సెంటర్ల వద్ద బారులు తీరారు ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద భారీ లైన్లు కనిపించాయి మధ్యాహ్నం కొద్దిసేపు మంద కుడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి ఊపం దుకుంది ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం 11 గంటల వరకు 29.46 శాతం పోలింగ్ నమోద యింది మధ్యాహ్నం ఒంటిగంట వరకు 47. 81 శాతం పోలింగ్ నమోదు కాగా 3 గంటల వరకు61.48 శాతంగా నమోదు కాగా సాయంత్రం 5గంటల వరకు 70.86 శాతంగా నమోదు అయింది ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు

# ప్రశాంతంగా పోలింగ్ బారులుతీరిన ఓటర్లు

### సత్ఫలితాలు ఇచ్చిన ఓటరు అవగాహన కార్యక్రమాలు

### ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ - అదనపు కలెక్టర్ తో కలిసి పోలింగ్ స్థితిగతుల పర్యవేక్షణ

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13: లోక్ సభ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. 7 శాసనసభా నియోజకవర్గాల పరిధిలో 1808 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ జరిపిన అనంతరం అన్ని చోట్ల ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పోలింగ్ ప్రారంభ సమయానికే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ లలో నిలబడి తమ చైతన్యాన్ని చాటుకున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలనే కృతనిశ్చయంతో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. ఓటరు అవగాహన కార్యక్రమాలతో పాటు, ఇంటింటికి ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయడం, పట్టణ ప్రాంతాలలో గత ఎన్నికలలో పోలింగ్ తక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఆదర్శ పోలింగ్ స్టేషన్లను, మహిళలు, దివ్యాంగులు, యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఓటర్ల దృష్టిని ఆకర్షించింది. ఫలితంగా 2019 పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికల్లో నిజామాబాదు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో గణనీయంగా ఓటింగ్ శాతం పెరిగింది. పోలింగ్ సమయాన్ని ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు సమయాన్ని పెంచడం కూడా ఓటింగ్ శాతం పెరగడానికి దోహదపడింది. 2019 ఎన్నికల్లో సగటున 68.37 శాతం ఓటింగ్ జరుగగా, ప్రస్తుత ఎన్నికల్లో పోలింగ్ ముగియడానికి మరో గంట వ్యవధి మిగిలి ఉండగానే సాయంత్రం ఐదు గంటల సమయానికే 67.96 శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ సమయం ముగిసినప్పటికీ, పలు పోలింగ్ స్టేషన్ల వద్దకు చేరుకున్న ఓటర్లకు ఓటింగ్ అవకాశం కల్పించారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి ఎన్నికల్లో మొదటి రెండు గంటలకే సగటున 10.91 శాతం ఓటింగ్ నమోదయ్యింది. అనంతరం కూడా అంతకంతకూ ఊపందుకుంది. ఉదయం 11 గంటల సమయానికి 28.26 శాతం జరిగిన ఓటింగ్, మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 45.67 శాతానికి, మధ్యాహ్నం 3.00 గంటల సమయానికి 58.70 శాతానికి, సాయంత్రం 5.00 గంటల సమయానికి 67.96 శాతానికి చేరుకుంది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఉదయం నుండే పోలింగ్ కేంద్రాలకు తరలివస్తూ ఓటు వేసిన జిల్లాలోని ఓటర్లందరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. నియోజకవర్గాల వారీగా మహిళలు, యువత, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్లు ప్రజలను ఆకర్షిస్తూ, ఓటింగ్ ప్రాధాన్యత గురించి అందరినీ ఆలోచింపజేసాయని కలెక్టర్ అన్నారు. గత ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ జరిగిన నియోజకవర్గాలపై, ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ స్వీప్ కార్యకలాపాలలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇచ్చాయని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద సాయుధ బలగాలను మోహరించడం జరిగిందన్నారు కాగా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉదయం వేళలోనే జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐ.టీ.ఐ లోని 216 నెంబరు పోలింగ్ బూత్ వద్దకు చేరుకొని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఉదయం నుండి మొదలుకుని ఓటింగ్ ముగిసేంత వరకు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషన్లలో కొనసాగిన పోలింగ్ తీరుతెన్నులను, ఓటింగ్ సరళిని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. ఆయా పోలింగ్ బూత్ లలో నెలకొని ఉన్న పరిస్థితులను కంట్రోల్ రూమ్ మానిటర్ లలో ప్రత్యక్షంగా వీక్షిస్తూ, ఎక్కడైనా చిన్నచిన్న లోటుపాట్లను గమనించిన వెంటనే సంబంధిత అధికారులను, సెక్టోరల్ ఆఫీసర్లను అప్రమత్తం చేస్తూ పరిస్థితులను చక్కదిద్దారు.

# నిష్పాక్షికత ఎన్నికల కమిషన్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:**మహారాష్ట్ర డెమోక్రటిక్ ఫోరం (ఎండిఎఫ్) అధ్వర్యంలో సోమవారం ముంబై మరాఠీ పాత్రకార్ సంఘ్ లో "ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా తమ విధిని నిర్వహిస్తుందా?" అనే అంశంపై ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఇందులో భారత్ జోడో అభియాన్ నేత్రి ఉల్కా మహజన్, సీనియర్ జర్నలిస్ట్ హేమంత్ దేశాయి, డాక్టర్ సలీం ఖాన్, బ్యాంకర్స్ నేత విశ్వాస్ ఉట్గి, మౌలానా మెహముద్ దర్యబాది, అమన్ కమిటీకి చెందిన ఫరీద్ షేక్ తదితర్లు మాట్లాడగా, జమాతే ఇస్లామిక్ ఇంద్ ముంబై నేత షాకీర్ షేక్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వర్తమానంలో "భారత ఎన్నికల కమిషన్" (ఇసి) పాత్ర పక్షపాతి దోరణి అవలంభిస్తోందని దుయ్యబ్టారు. అధికార బీజేపీ పార్టీ ప్రతిపక్ష పార్టీల అకౌంట్ ఫ్రిజ్ చెయడం, నాయకుల్ని జైలుపాలు చెయడం, నచ్చని వారిపై ఇడి ఉపయోగించి లొంగదీయడం, పలు అభ్యర్థులు పోటీకి ఫోరం నింపిన వెంటనే వారిపై ఇడి ని ఉపయోగించి భయభ్రాంతులను చేసిన "ఇసి" పట్టించుకోక పోవడం దౌర్భాగ్యమని వాపోయారు. ఇలాంటి అప్రజాస్వామిక కృత్యాలపై "ఇసి" స్పందించక పోవడం ముమ్మాటికీ నేరమే అవుతుందని ఆరోపించారు. ఐతె ఇసి అధికారులను కూడా లొంగదీసుకున్నట్లు ప్రజలు అంటున్నరన్నారు. మరోవైపు కొన్ని చోట్ల లక్షల కొద్ది ఓటింగ్ లిస్టుల నుంచి మైనార్టీల పేర్లను రద్దు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇదేగాకుండా అధికార పార్టీలు బోగస్ ఓట్లు దుండుకుంటున్నట్లు కూడా సమాచారలున్నాయి. ఐతే వీటాన్నిటిపై సుప్రీం కోర్టు "సుమోటో" ఎందుకు విధించడం లేదో విస్మయం చెందారు. అయితే గత ఏటా నుంచి తమ ఎండిఎఫ్ సామాన్య ప్రజల్లో ఓట్ల పట్ల జనజాగృతి చేస్తుందన్నారు. ఈ వేళల్లో "జనతా కి మాంగే" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# ఓటరు తీర్పు పదిలం

**హస్తం వర్సెస్ కమలం - జోరు తగ్గిన కారు**

**చేయిచ్చిన బిఅర్ఎస్ నేతలు - అంతుచిక్కని ఓటరు నాడి**

**కుల, సామాజిక వర్గాలపైనే అభ్యర్థుల ఆశలు**

**(నిజామాబాద్ ప్రతినిధి ప్రజాజ్యోతి % ఎడ్ల సంజీవ్):** నిజామాబాద్ పార్లమెంట్ ఓటర్ల తీర్పు ఈవీఎంలలో పదిలంగా ఉంది. మే 13న ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరిగింది. పార్లమెంట్ మొత్తంలో ఏలాంటి చిన్న అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ పూర్తి చేసారు. 1808 పోలింగ్ కేంద్రాలలో 8 మీనహించి మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో సమయానికి పోలింగ్ పూర్తి అయింది. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఓటరు తీర్పు మాత్రం హస్తం వర్సెస్ కమలం అన్నట్లుగా చర్చ జరుగుతుంది. కారు జోరు మాత్రం తగ్గింది. ఒకోక ప్రాంతంలో ఒకోక రకంగా ఓటర్లు తీర్పు చెప్పినట్లు తెలుస్తుంది. నిజామాబాద్‌కు చెందిన మున్నూరుకాపు సామాజిక వర్గానికి బాజిరెడ్డి గోవర్ధన్ బిఅర్ఎస్ పార్టీ నుంచి ధర్మపురి అరవింద్ బిజెపి నుంచి బరిలో ఉన్న సంగతి తెలిసిందే. జగిత్యాల జిల్లాకు చెందిన తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బరిలో ఉండగా వీరితో పాటు మరో 26 మంది పోటీ చేసారు. ఏడు నియోజక వర్గాలలోనూ కాంగ్రెస్ వర్సెస్ బిజెపి అన్నట్లుగానే ప్రచారం ఉంది. చివరికి ఓటరు తీర్పు ఏటువైపునకు ఉందో వచ్చే నెల 3న తేలనుంది.

**వ్యూహంతో కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మంగా తీసుకున్న నిజామాబాద్ ఎంపి సీటుపై వ్యూహాత్మంకగా పని చేసింది. ఒకోక నియోజక వర్గంలో ఇంచార్జిలను నియమించినప్పటికి బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పార్లమెంట్ ఇంచార్జిగా నిర్వహించారు. ఏడు నియోజక వర్గాలలో బోధన్, నిజామాబాద్ రూరల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ రెండు నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు మంచి మెజారిటీ వచ్చే అవకాశం ఉంది. వీటితో పాటు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి జగిత్యాల స్థానికుడు కావడంతో పాటు ఎమ్మెల్సీ కావడంతో స్థానికత కలిసి వస్తుంది. అలాగే కోరుట్లలో సైతం కొంత మేరకు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. మిగిలిన నియోజక వర్గాలలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఈ కోవలోనే కాంగ్రెస్ గెలుపుపై ఆశలు పెంచుకున్నారు.

**మెజారిటీపై ఆశలు**

బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గత ఎన్నికల్లో మెజారిటీని మించి గెలుస్తామనే ధీమాలో ఉన్నారు. పార్లమెంట్‌లోని నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్‌లో బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా బాల్కోండ, కోరుట్ల, నిజామాబాద్ రూరల్‌లో మెజారిటీ వస్తుందనే ఆశతో ఉన్నారు. వీటితో పాటు హిందుత్వం, మోడీ ఫోబియాపై ఆశలు పెంచుకున్నారు. మరోవైపు గతంలో కంటే ఈసారి ఎన్నికల్లో బిజెపి అంచనాలకు మించి ఖర్చు చేసినట్లు సమాచారం. మరోపక్క బిజెపి పార్టీలో ఎంపి అరవింద్‌పై వ్యతిరేకత ఉన్నప్పటికి మోడీ దేశానికి ప్రధాని కావాలనే ప్రచారం కలిసి వచ్చింది. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్ల లెక్కల ప్రకారం అంచనా వేసుకోని బిజెపి అభ్యర్థి పావులు కదిపారు. ఈ లెక్కన లక్షకు పైగా మెజారిటీ వస్తుందనే ఆంచనాలతో ఉన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ తీసుకువచ్చిన 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు పాసు సౌకర్యం బిజెపి మోడీ ఫోబియాకు దెబ్బ తీసిందనే ప్రచారం కూడా ఉంది. ప్రధానంగా బిజెపికి రావాల్సిన మహిళ ఓటర్లు కాంగ్రెస్ వైపునకు వెళ్లడంతో బిజెపి అంచనాలకు ఇబ్బందికరంగా మారిందని చెప్పవచ్చు. అయితే గెలిస్తే మెజారిటీ ఏంత.? ఒడితే మైనస్ ఏంత అనే లెక్కలు వేసుకుంటున్నారు.

**కారు జోరు తగ్గించిన నేతలు**

బిఅర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు అ పార్టీ నేతలే ఆటంకంగా మారారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు తగ్గించారు. పార్లమెంట్ ఏడు నియోజక వర్గాలలో మూడు చోట్ల బిఅర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. జగిత్యాల, కోరుట్ల, బాల్కోండలో ఉన్న ఎమ్మెల్యే కీలకంగా వ్యవహారించినప్పటికి చివరి రోజు బాల్కోండలో చేతులు ఎత్తివేసారు. ఇక నిజామబాద్ రూరల్ నియోజక వర్గం కాకుండా మిగిలిన అసేంబ్లీ స్థానాల్లో అంతంత మాత్రంగానే పని చేసారు. దీంతో బిఅర్ఎస్ మూడో స్థానానికి పరిమితం కాక తప్పదం లేదు. ముందుగా భారీగానే అంచనాలు ఉనప్పటికి నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్, బోధన్‌లో పూర్తిగా వెనకబడినట్లు పోలింగ్ అంచనాలు చెపుతున్నాయి. బాజిరెడ్డి గోవర్ధన్ సొంత నియోజక వర్గం అయిన నియోజక వర్గం అయిన రూరల్‌లో, కోరుట్లలో కొంత మేరకు మెజారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**అంతుచిక్కని ఓటరు నాడీ...**

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఓటరు నాడి అంతుచిక్కడం లేదు. ఒకోక నియోజక వర్గంలో ఒకోక రకమైన ఫలితాలు ఉంటాయనే అంచనాలకు వస్తున్నారు. ఇలా ఓవరల్‌గా బిజెపి వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగానే ఉంది. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, బోధన్ అసేంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ మెజారిటీ ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. ఇక నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్, బాల్కోండలో బిజెపికి పూర్తిగా అనుకూలంగా ఉన్నట్లు అంచనాలు తెలాయి. ఇక మిగిలిన నిజామాబాద్ రూరల్‌లో తటస్థమైన ఓటు ఉన్నప్పటికి ఎవరికి మెజారిటీ అనేది చెప్పలేని పరిస్థితులు ఉన్నాయి. ఇలా ఈసారి ఓటరు నాడి అంతుచిక్కని స్థితిలో ఉంది.

**సామాజిక వర్గాలపైనే ఆశలు...**

పార్లమెంట్ పరిధిలోని కుల, సామాజిక వర్గాల ఓటర్లపైనే మూడు పార్టీలు ఆశలు పెంచుకున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ వైపునకు ముస్లీం, క్రిస్టియన్ మైనారిటీలతో పాటు ఎస్సీలు మెజారిటీగా ఉన్నట్లు లెక్కలు చెపుతున్నాయి. మెజారిటీలోని మహిళల ఓట్లతో ఆటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మూడు పథకాలపై ఆశతో ఉన్నారు. వీటితో పాటు పార్టీ నాయకత్వం కార్యకర్తలు కలిసి వస్తారనే అంచనాలు ఉన్నాయి. ఇక పూర్తిగా హిందుత్వం, మోడీ ఫోబియాలో మెజారిటీ వర్గంలోని సుమారు 65 శాతానికి పైగా బిజెపికి వస్తాయనే అంచనాలు వేసుకుంటున్నారు. అలాగే నియోజకవర్గంలోని పద్మశాలీ, ఇతర ఉన్నత సామాజిక వర్గాల ఓట్లతో పాటు వీటిలోనే పార్టీ కార్యకర్తలు, బిజెపి అనుబంధ సంఘాలు కీలకంగా పని చేసాయి. మెజారిటీ వర్గంలోని వారిపైనే మోడీ జపం చేసారు.

బిఅర్ఎస్‌కు అ పార్టీ నేతలు, కార్యకర్తలు మినహా సామాజిక కోణంలో ఏలాంటి ఆశలు లేవు. కాగా బిఅర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మున్నూరుకాపు సామాజిక వర్గం కలిసి వచ్చిన ఆంశంగా చెప్పవచ్చు.

## ఓటు హక్కు ను వినయోగించుకున్నా బిఆర్ఎస్ఎంపి బాజిరెడ్డి గోవర్ధన్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:** నిజామాబాద్ పార్లమెంట్ బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సిరికొండ మండలం రావుట్లలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించు కున్నారు.

## కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించు కున్నా రూరల్ ఎమ్మెల్యే



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:**ఈ రోజు గుపన్ పల్లి లో ఓటు హక్కు కుటుంబ సభ్యుల తో వినియోగించుకున్న రు

## ఓటు హక్కు ను వినియోగించుకున్న నూడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:**బోర్గం( పి )హైస్కూల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి కుటుంబం.

## ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:**నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ లోబీజేపీ ఎం పి అభ్యర్థి అరవింద్ కుటుంబ సభ్యుల తో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు

## ఓటు హక్కు ను వినియోగించుకున్న సీపీ



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:** నిజామాబాదు జిల్లా కేంద్రంలోని బాల భవన్ కేంద్రంలో 35 వ పోలింగ్ బూత్ యందు నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనవార్, ఐ.పీ.ఎస్., గారు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.జిల్లాలో ఉదయం 7 గంటల నుండి ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. సాయంత్రం 6 గంటల లోపు ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## నగరం లో ఓటు హక్కు వినియోగించుకున్నా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 13:** 34వ డివిజన్ మిర్చి కాంపౌండ్ పోలింగ్ బూత్ నెంబర్ 43 లో ఇందూరు అర్బన్ శాసనసభ్యులు శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గారు, వారి సతీమణి మనిమాల గారితో కలిసి తమ ఓటు హక్కును వియోగించుకున్నారు.

## పోలింగ్ ముగిసే సమయానికి 71.47% ఓటింగ్

**నిజామాబాద్, ప్రజాజ్యోతి, మే 13 :** నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పోలింగ్ ముగిసే సమయానికి సగటున 71.47 శాతం ఓటింగ్ నమోదయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. తుదిగా ఖరారయ్యే పోలింగ్ జాబితాలో స్వల్ప మార్పులు చేర్పులు జరిగేందుకు కూడా ఆస్కారం ఉండవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సోమవారం ఉదయం 7.00 గంటలకు పార్లమెంటు సెగ్మెంట్ లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ పలు చోట్ల రాత్రి వరకు కొనసాగిందన్నారు. పోలింగ్ ముగిసే నాటికి సగటున 71.47 శాతం ఓటింగ్ నమోదయ్యిందని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన మీదట కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎం లను ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడం జరుగుతోందని తెలిపారు.